# శిథిలావస్థకు చేరిన కాపవరం రుడా పార్క్..





**కోరుకొండ, పెన్ పవర్, ఏప్రిల్ 19:** కాపవరంలో ఉన్న రుడా జిమ్ పార్క్ శిథిలావస్థకు చేరింది. పిల్లలకు వేసవి సెలవులు కావడంతో రోజు ఈ పార్క్ వస్తున్నారు. కానీ ఎక్కడ విరిగిపోయిన టేబుల్స్ ఊడి తెగిపోయిన ఉయ్యాల్లో దర్శనమిస్తున్నాయి. ఈ పార్క్ వైఎస్ఆర్సిపి ప్రభుత్వం కాలంలో ఏర్పాటు చేశారు కానీ ఇప్పటివరకు ఈ పార్క్ వంక చూసిన నాథుడే లేడు. పార్కు చుట్టూ పిచ్చి మొక్కలు వేపుగా పెరగడంతో పాములు వచ్చే అవకాశం ఉందని రోజు ఈ పార్క్ చుట్టూ పిల్లలు తిరుగుతూ ఉంటున్నారు ఇప్పటికైనా ఈ పార్కును పట్టించుకోండి.

# పెన్ పవర్

పోలవరం - ఏలూరు

తూర్పుగోదావరి - పశ్చిమ గోదావరి

## భవన కార్మికులకు సంక్షేమ పథకాల పునరుద్ధరణ -- వెంటనే నమోదు చేసుకోవాలి



**గంగవరం /రంపచోడవరం, పెన్ పవర్, ఏప్రిల్ 18** :ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కార్మిక శాఖ ఆధ్వర్యంలో భవన మరియు ఇతర నిర్మాణ రంగ కార్మికులకు సామాజిక భద్రత కల్పించే లక్ష్యంతో నిలిపివేసిన సంక్షేమ పథకాలను 2026 మార్చి 1 నుండి తిరిగి పునరుద్ధరించినట్లు పోలవరం జిల్లా ఇన్‌చార్జ్ కార్మిక శాఖ అధికారి పి.ఎస్. మహేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్ భవన మరియు ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు లో నమోదైన కార్మికులు ఈ పథకాల ద్వారా లబ్ధి పొందవచ్చన్నారు.

పునరుద్ధరించిన పథకాలలో వివాహ కానుకగా 20,000, ప్రసూతి వైద్య సహాయంగా 20,000, సహజ మరణం సంభవించినపుడు నామినీకి 60,000, అలాగే దహన సంస్కార ఖర్చుల కోసం 20,000 ఆర్థిక సహాయం అందజేయనున్నట్లు వివరించారు. వివాహ కానుక పథకం కార్మికుల కుటుంబంలో గరిష్టంగా ఇద్దరు కుమార్తెలకు మాత్రమే వర్తిస్తుందని తెలిపారు. ప్రసూతి సహాయం మొదటి రెండు కాన్పులకు మాత్రమే వర్తిస్తుందని చెప్పారు. భవన నిర్మాణ కార్మికులుగా నమోదు కావాలంటే 18 నుండి 60 సంవత్సరాల మధ్య వయస్సు కలిగి ఉండాలని, అర్హులైన వారు సమీప కార్మిక శాఖ కార్యాలయంలో తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని సూచించారు. ఇప్పటికే నమోదైన కార్మికులు తమ రిజిస్ట్రేషన్‌ను సమయానికి నవీకరించుకోవాలని తెలిపారు. ఇప్పటివరకు నమోదు కాని కార్మికులు వెంటనే కార్మిక శాఖ కార్యాలయాలను సంప్రదించి నమోదు చేసుకుని ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలను పొందాలని పి.ఎస్. మహేష్ కోరారు.

## గాదరాడలో పోలీసుల కార్డన్ అండ్ సెర్చ్ అడుగడుగునా తనిఖీలు..





**కోరుకొండ,పెన్ పవర్ ఏప్రిల్ 19:**అసాంఘిక కార్యకలాపాల నియంత్రణే ధ్యేయంగా జిల్లా పోలీస్ యంత్రాంగం అప్రమత్తమైంది. తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ డి. నరసింహ కిషోర్, ఐపీఎస్ ఉత్తర్వుల మేరకు, ఆదివారం సాయంత్రం కోరుకొండ మండలంలోని గాదరాడ గ్రామంలో పోలీసులు భారీ స్థాయిలో 'కార్డన్ అండ్ సెర్చ్' (తనిఖీలు) నిర్వహించారు.

ఉన్నతాధికారుల పర్యవేక్షణలో తనిఖీలు

నార్త్ జోన్ డిఎస్పి పి. జీవన మరియు కోరుకొండ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీ ఎస్.వి.వి.ఎస్. మూర్తి నాయకత్వంలో కోరుకొండ సబ్-ఇన్స్పెక్టర్ మరియు సిబ్బంది ఈ ఆకస్మిక తనిఖీల్లో పాల్గొన్నారు. గ్రామంలోని ప్రతి వీధిని, అనుమానిత ఇళ్లను మరియు వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. సరైన పత్రాలు లేని వాహనాలను స్వాధీనం చేసుకోవడంతో పాటు, అనుమానిత వ్యక్తుల వివరాలను సేకరించారు.


శాంతిభద్రతల పరిరక్షణే లక్ష్యం అని

ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ప్రజల భద్రత కోసం మరియు నేరరహిత సమాజ స్థాపన కోసం ఇటువంటి తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని తెలిపారు. గ్రామాల్లో అపరిచిత వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో భారీ సంఖ్యలో పోలీస్ సిబ్బంది, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు

# పల్లపు వెంకట్ మళ్లీ రాష్ట్ర వర్కింగ్ కమిటీలోకి





### సిఐటియు రాష్ట్ర మహాసభల్లో పోలవరం నాయకులకు కీలక పదవులు

**చింతూరు, పెన్ పవర్, ఏప్రిల్ 19:**సిఐటియు 17వ రాష్ట్ర మహాసభలు ఈ నెల 17, 18, 19 తేదీల్లో నంద్యాల నగరంలో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ మహాసభల్లో పోలవరం జిల్లాకు చెందిన నాయకులు ప్రాధాన్యత కలిగిన పదవులకు ఎన్నిక కావడం విశేషం. పోలవరం సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లపు వెంకట్ తిరిగి రెండోసారి రాష్ట్ర వర్కింగ్ కమిటీ సభ్యుడిగా ఎన్నికయ్యారు. అలాగే జిల్లా అధ్యక్షులు మట్ల వాణిశ్రీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యురాలిగా ఎన్నికయ్యారు. మరోవైపు పాయం సీతారామయ్య రాష్ట్ర వర్కింగ్ కౌన్సిల్ సభ్యునిగా ఎంపికయ్యారు. ఈ ఎన్నికలతో పోలవరం జిల్లాకు రాష్ట్ర స్థాయిలో గుర్తింపు లభించిందని సిఐటియు నాయకులు ఆనందం వ్యక్తం చేశారు.

01

ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో

క్లాసీఫైడ్ యాడ్స్

కేవలం

యాడ్ 100/-కే

' ఐదు రోజులకు '

'4 సెం.మీ 4 సెం.మీ'

'మరిన్ని వివరాలకు సంప్రదించండి '

93948 55244

షరతులు వర్తిస్తాయి

# ఆంధ్ర, తెలంగాణ సరిహద్దులో అక్రమ పశువుల రవాణా

**చింతూరు, పెన్ పవర్ ఏప్రిల్ 19:**ఆంధ్రప్రదేశ్ నుంచి తెలంగాణ వైపు అక్రమంగా పశువులను తరలించే కార్యకలాపాలు కొత్త మలుపు తిరిగాయి. ఇప్పటివరకు సాధారణ మార్గాల్లో కొనసాగిన ఈ రవాణా, తాజాగా ఇసుక లారీలను అడ్డుగా పెట్టుకుని జరుగుతోందని సమాచారం. దాటించే వ్యక్తులు అధికారుల కంటపడకుండా ఉండేందుకు రూట్లను కూడా మారుస్తున్నారు. ముఖ్యంగా చింతూరు నుంచి భద్రాచలం మీదుగా వెళ్లే మార్గాన్ని ఉపయోగిస్తూ, ఇసుక లారీలలో పశువులను దాచిపెట్టి తరలిస్తున్నట్లు స్థానికంగా చర్చ జరుగుతోంది. ఈ విధానం పుష్ప సినిమాను తలపించేలా ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఈ అక్రమ రవాణాకు కొందరు స్థానికుల సహకారం కూడా ఉందని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. సంబంధిత శాఖలు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటేనే ఈ అక్రమ కార్యకలాపాలకు అడ్డుకట్ట పడుతుందని ప్రజలు కోరుతున్నారు. ఇదిలా ఉండగా, అక్రమ పశువుల రవాణా వెనుక ఉన్న నెట్‌వర్క్‌పై పూర్తి స్థాయి దర్యాప్తు జరగాల్సిన అవసరం ఉందని అధికారులు భావిస్తున్నారు. త్వరలోనే ఈ వ్యవహారంలో కీలక వ్యక్తుల వివరాలు బయటపడే అవకాశం ఉందని సమాచారం.

